
ఉప్పునుంతల కేదారేశ్వరాలయంలో


వెల్దండ మండలం గుండాల దేవాలయంలో


అంతర్‌గంగలో

# భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి


తెలకపల్లి మార్కండేయ దేవాలయంలో


నాగర్‌కర్నూల్ మార్కెట్ శివాలయంలో శివలింగానికి అభిషేకం నిర్వహిస్తున్న భక్తులు

**నాగర్‌కర్నూల్:** జిల్లా వ్యాప్తంగా తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా బుధవారం ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కేంద్రంలోని పాత మార్కెట్ యార్డు శివాలయంలో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. శివలింగానికి అభిషేకం నిర్వహించారు.

**నాగర్‌కర్నూల్‌రూరల్:** మండలంలోని గగ్గలపల్లి శివపార్వతీ ఆలయం, బీమవరం శివాలయం, పెద్దముద్దునూరు, గన్యాగుల, తూడుకుర్తిలలో తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకున్నారు. అదేవిధంగా సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించారు.

**ఉప్పునుంతల:** తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉదయమే ఇళ్లను శుభ్రంచేసుకొని తలంటుస్నానాలు చేసి నిష్ఠతో దేవుళ్లకు పూజలు చేశారు. గ్రామాల్లో స్థానికంగా ఉన్న శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉప్పునుంతల కేదారేశ్వరాలయం, మామిళ్లపల్లి, వెల్టూరు, పెనిమిళ్ల తదితర గ్రామాల్లోని ఆలయాలతోపాటు ఆయా గ్రామాల్లో ఉన్న దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కొందరు ఉపవాస దీక్ష ఆచరించారు. శ్రీశైలం, ఉమామహేశ్వరం క్షేత్రాలకు తరలివెళ్లారు.

**వెల్దండ:** మండలంలోని గుండాల అంబా రామలింగేశ్వరస్వామి దేవాలయంలో భక్తులు గుండాలలోని కొనేరులో పుణ్యస్నానాలను ఆచరించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేశారు. ఆలయ అర్చకులు శివశర్మ, సురేష్‌శర్మ, నరహరిశర్మ, సంతోష్‌శర్మ తదితరులు ఉన్నారు.

**బిజినేపల్లి:** మండలంలోని వట్టెం, పాలెం, బిజినేపల్లి గ్రామాల్లోని వేంకటేశ్వస్వామి దేవస్థానాల్లో ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయాల అర్చకులు ప్రత్యేక అభిషేక పూజలు, అలంకారాలు నిర్వహించారు. వేల సంఖ్యలో స్వామివార్లను దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

**అమ్రాబాద్:** మండల కేంద్రమైన అమ్రాబాద్ అమరేశ్వరాలయం, అంతర్ గంగా, నవనారసింహాలయం, తదితర ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. స్థానిక అమరేశ్వరాలయంలో మహిళలు వ్రతాలు చేశారు.

**తాడూరు:** మండల కేంద్రంలోని శివాలయం, చెన్నకేశవ ఆలయం, శిర్సవాడ, యత్మాపూర్, పాపగల్ గ్రామాల్లోని ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.


మన్ననూరులో


ఊర్కొండపేటలో


కల్వకుర్తి హనుమాన్ దేవాలయంలో..


మంచాలకట్టలో

**లింగాల:** కేంద్రంలోని కోదండరామాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు రామాచారి, సుదర్శనాచారి ఆధ్వర్యంలో 30 మంది దంపతులు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు ఆచరించారు. కొందరు ఉపవాస దీక్షలు పాటించారు.

**తెలకపల్లి:** మండల కేంద్రంపాటు నడిగడ్డ, చిన్నముద్దునూర్, రాంరెడ్డిపల్లి, రాకొండ, గౌరారం, గౌరెడ్డిపల్లి, నెల్లికుదురు, గడ్డంపల్లి తదితర గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌరారంలో శివుడికి జలాభిషేకం చేశారు. మార్కండేయ దేవాలయంలో హోమంతోపాటు వ్రతాలు ఆచరించారు. గ్రామాలకు భక్తులు శ్రీశైలం, ఉమామహేశ్వరం, లొద్ది మల్లయ్య, మన్యంకొండ, ఊర్కొండ తదితర దేవాలయ పుణ్యక్షేత్రాలకు తరలివెళ్లారు.

**కొల్లాపూర్:** పట్టణంలోని అమరేశ్వర శివలింగానికి అభిషేకాలు చేసి, పూలతో అలంకరించారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

**పెంట్లవెల్లి:** మండలంలోని మంచాలకట్ట, మల్లేశ్వరం, జటప్రోల్ గ్రామాల్లో తొలి ఏకాదశి సందర్భంగా మహిళలు, యువకులు పెద్ద ఎత్తున కృష్ణానదిలో స్నానాలు ఆచరించారు.

**కల్వకుర్తిరూరల్:** పట్టణంలోని వేంకటేశ్వరస్వామి, ఆంజనేయస్వామి దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు.

**ఊర్కొండ:** ఊర్కొండపేట పబ్బతి అంజనేయ స్వామి దేవస్థానం భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారి ప్రతిమను పల్లకిలో ఊరేగించారు. సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు.

**మన్ననూర్:** స్థానిక లింగమయ్య ఆలయంలో శివుడిని కుటుంబసమేతంగా దర్శించుకున్నారు.

**బల్మూర్:** మండలంలోని బాణాల శివారులోని అటవీప్రాంతంలో వెలసిన లొద్ది మల్లయ్య క్షేత్రానికి తొలి ఏకాదశిని పురస్కరించుకొని జిల్లా నలుమూలల నుంచి శ్రీశైలం–మన్ననూర్ మార్గం ద్వారా భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పూజలు చేశారు.

**చారకొండ:** సిర్సనగండ్ల సీతారామచంద్రాస్వామి దేవాలయంలో సామూహిక వ్రతాలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ రామశర్మ, అర్చకులు లక్ష్మణ్‌శర్మ, మురళిధర్ శర్మ, కోదండ రామ శర్మ, వేణు శర్మ, ఆలయ ఈఓ అంజనేయులు, మేనేజర్ నిరంజన్, తదితరులు ఉన్నారు.


తాడూరు మండలం శిర్సవాడలో


లింగాలలో


సిర్సనగండ్లలో

# త్యాగానికి ప్రతీక మొహర్రం


చారకొండ మండలం జూపల్లిలో..


శ్రీపురంలో మహిళలతో కలిసి బొడ్డెమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్‌రూరల్:** త్యాగానికి ప్రతీక మొహర్రం పండుగ అని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని శ్రీపురం, తూడుకుర్తి, గగ్గలపల్లిలో మొహర్రం వేడుకలను నిర్వహించారు. శ్రీపురంలో ఎమ్మెల్యే పీర్లను దర్శించుకొని మొక్కులు చెల్లించారు. అనంతరం యువకులతో కలిసి అలయ్, మహిళలతో కలిసి బొడ్డెమ్మ ఆడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని మతాలకు ప్రభుత్వం సమప్రాధాన్యం ఇస్తోందన్నారు. నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**బిజినేపల్లి:** తిమ్మాజిపేట మండల కేంద్రంలో పీర్లకు ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి దట్టీలు సమర్పించారు.

**చారకొండ:** మండలంలోని జూపల్లిలో యువకులు అలయ్ ఆడుతూ సందడి చేశారు. రాత్రి పీర్లచావడి ఎదుట అగ్నిగుండంలో నడిచారు. పీర్లను ప్రధాన విధుల గుండా ఊరేగించారు.

**అమ్రాబాద్:** మండల కేంద్రంతోపాటు, పదర, తిర్మలాపూర్(బీకే), ఉప్పునుంతల(బీకే),లక్ష్మాపూర్(బీకే), చిట్లంకుంట, ఉడిమిళ్ల, మారడుగు తదితర గ్రామాల్లో మొహర్రం వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. డప్పు చప్పుళ్ల మధ్య యువకులు నృత్యాలు చేశారు. బెల్లం పానకం పంపిణీ చేశారు. రాత్రి బావులు, చెరువుల్లో నిమజ్జనం చేశారు.

**ఉప్పునుంతల:** మండలకేంంపాటు వెల్టూరులో పీర్లకు మొక్కులు చెల్లించారు.

**కొల్లాపూర్ రూరల్:** పీర్ల చావిడి వద్ద యువకులు అలయ్ ఆడారు. పీర్లను పురవీధుల గుండా ఊరేగించారు.

**కోడేరు:** మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో పీర్లను ఊరేగించారు. గొర్రె పొట్టిలను సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. గ్రామ శివారులలో నిమజ్జనం చేశారు.

**తాడూరు:** పీర్ల చావిడీల ఎదుట సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కోలాటం ఆడుతూ సందడి చేశారు.

**మన్ననూర్:** పీర్ల చావడి నుంచి రేడా ఉసేన్, అలేక్బర్, పెద్ద లాల్ సాబ్, హీమాను పీర్లను ఊరేగించారు.

**తెలకపల్లి:** మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో మతాలకు, కులాలకు అతీతంగా పండగను నిర్వహించారు. భక్తులు కుడుకలు, బెల్లం దట్టీలు కట్టి మొక్కులు చెల్లించారు.

**పెద్దకొత్తపల్లి:** పీర్లు ఇంటింటికి వెళ్లగా గ్రామస్తులు పీర్లు పట్టుకున్న వారి పాదాలకు నీళ్లు పోసి ఆశీర్వాదం తీసుకున్నారు.

**పెంట్లవెల్లి:** మండలంలోని జటప్రోల్, మంచాలకట్ట, పెంట్లవెల్లి, మల్లేశ్వరం, గోపులాపూర్ గ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున బొడ్డెమ్మలు ఆడారు.

**కల్వకుర్తిరూరల్:** పట్టణంతోపాటు అన్ని గ్రామాలలో ఫతేహ సమర్పించారు. డప్పువాయిద్యాల నడుమ పీర్లను ఊరేగించారు.

**లింగాల:** మండల కేంద్రంలో మైనార్టీ యువకులు బెల్లం పానకం పంపిణీ చేశారు. యువకులు వివిధ వేషధారణలో ఆకట్టుకున్నారు. డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలు, బొడ్డెమ్మలు ఆడారు.

**కొల్లాపూర్:** పట్టణంలోని సబ్‌జైలు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన పీర్లను, వరిదేలలో ఏర్పాటుచేసిన పీర్లను రాత్రి 7 గంటల తర్వాత ప్రధాన వీధుల గుండా పీర్ల ఊరేగించారు. భక్తులకు పానకం పంపిణీ చేశారు. పలువురు రాజకీయ నాయకులు పీర్లను దర్శించుకున్నారు.

**వెల్దండ:** మండలంలోని పెద్దాపూర్, కుప్పగండ్ల, కొట్ర, చెర్కూర్ తదితర గ్రామాల్లో పీర్లచావడి ఎదుట అలయ్ ఆడారు.

**బల్మూర్:** మహదేవ్‌పూర్‌లోని రెడ్డ ఉస్సేన్ పీర్ దర్గా వద్దకు ఉమ్మడి జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలి వచ్చి కందూర్, ఫతేహాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

**అచ్చంపేట రూరల్:** పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, నెహ్రూ చౌరస్తా, లింగాల రోడ్డులో, బస్టాండు ఎదురుగా, పాతబజార్‌లో వివిధ మైనార్టీ యూత్ ఆధ్వర్యంలో పాల పానకం, బెల్లం పానకం ను బాటసారులకు అందజేశారు.


కల్వకుర్తి మండలం మార్చాలలో


మన్ననూరులో..


లింగాలలో


పదరలో..


చంద్రబండతండాలో


వెల్టూరులో


తెలకపల్లిలో


చుక్కాయిపల్లిలో


వెల్దండ మండలం పెద్దాపూర్‌లో


శిర్సవాడలో

## క్లుప్తంగా

### ప్రథమ చికిత్స కేంద్రం ప్రారంభం

**పెద్దకొత్తపల్లి:** మండల కేంద్రంలో ప్రథమ చికిత్స వైద్యశాలను మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆర్‌ఎంపీలు సేవలు మరచిపోలేమన్నారు. చిన్న జబ్బులకు ఆర్‌ఎంపీ వైద్యులనే సంప్రదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డా సలేశ్వరం, మాజీ సర్పంచ్ రాధ, బాలస్వామి, నర్సింహ, సత్యం, చిన్నయ్య, రవికుమార్, విష్ణు, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### ఐదు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**కల్వకుర్తిరూరల్:** మండలంలోని గుండూరు గ్రామ శివారులోని దుందుబీ వాగు పరివాహక ప్రాంతంలో ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న ఐదు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్‌ఐ మాధవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం తెల్లవారుజామున ఇసుక అక్రమంగా తరలిస్తునట్లు అందుకున్న సమాచారం మేరకు వాగు వద్దకు వెళ్లగా అక్కడ ఐదు ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తునట్లు గుర్తించామన్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్‌ఐ హెచ్చరించారు.

### నేడు సంబరాలు

**సాక్షి, నెట్‌వర్క్:** పెద్ద కొత్తపల్లి మండలం పెద్దకార్పాముల రైతువేదిక, ఉప్పునుంతల, పెంట్ల వెల్లి మండల కేంద్రాల్లోని రైతువేదికలో రైతు రుణమాఫీ సంబరాలను మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహిస్తునట్లు ఆయా మండలాల ఎంపీడీఓలు బుధవారం ప్రకటనలో తెలిపారు. రుణమాఫీ లబ్ధిదారులతో సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతారని పేర్కొన్నారు. రైతులు, బ్యాంక్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని వారు కోరారు.

## భక్తులను అడ్డుకోవడంపై ఆందోళన

**మన్ననూర్:** స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో పాటూ వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ సంఘాల విజ్ఞప్తి మేరకు అటవీ శాఖ అధికారులు లొద్ది మల్లయ్య దర్శనానికి అనుమతిస్తున్నామని చెబుతూనే బుధవారం ఉదయం భక్తులను అడ్డుకోవడంపై వివిధ సంఘాల నాయకులు మండిపడ్డారు. మొదట అటవీ ప్రాంతంలోని లొద్ది మల్లయ్య ముఖ ద్వారం వద్ద భక్తులను అటవీ అధికారులు అడ్డుకోవడంతో శ్రీశైలం–హైదరాబాద్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వివిధ సంఘాలు, భక్తుల పోరాటంతోనే ఎట్టకేలకు అధికారులు మల్లయ్య దర్శనానికి అనుమతించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి నాగరాజు, మండల అధ్యక్షుడు గోలిరాజు, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు సంబు శ్రీను, శేఖర్, బీజేపీ నాయకులు ప్రసాద్, శివశంకర్‌గౌడ్, శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.


ఆందోళన చేస్తున్న నాయకులు

## మాజీ మంత్రి మహేంద్రనాథ్‌కు నివాళి


అచ్చంపేటలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

**అచ్చంపేట రూరల్:** అచ్చంపేటలో కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్‌తో పాటు పలు పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో మాజీ మంత్రి మహేంద్రనాథ్ వర్ధంతిని నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండు ఎదుట ఉన్న మహేంద్రనాథ్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ అనురాధ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**నాగర్‌కర్నూల్‌రూరల్:** స్థానిక జాతీయోన్నత పాఠశాల ఆవరణలో విద్యా ప్రదాత, మాజీ మంత్రి మహేంద్రనాథ్ వర్ధంతిని యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహేంద్రనాథ్ విగ్రహానికి ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వంకేశ్వరం శ్రీనివాసులు, కొత్త పరశురాములు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వంకేశ్వరం వెంకటస్వామి, కొత్త గంగాధర్, వంకేశ్వరం నిరంజన్, వంకేశ్వరం శివ, కొత్త ఎల్లయ్య, రామస్వామి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

**పెద్దకొత్తపల్లి:** జొన్నలబొగుడ స్టేజీ వద్ద మాజీ మంత్రి మహేంద్రనాథ్ విగ్రహాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు, మాజీ డీజీపీ రవీంద్రనాథ్‌లు బుధవారం ఆవిష్కరించారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేసిన మహేంద్రనాథ్‌ను ప్రస్తుత రాజకీయనాయకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో భీమేష్, తిరుమల్, సుధాకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

**ఊర్కొండ:** ఊర్కొండ పేట గ్రామానికి చెందిన వాగులదాస్ రేణుక భర్త సత్యనారాయణ కుటుంబానికి సీఎం సహాయనిధి నుంచి రూ. 45 వేల మంజూరయ్యాయి. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ మండల యువజన మాజీ అధ్యక్షుడు చింతల మనోహర్ రెడ్డి చెక్కును లబ్ధిదారులకు అందజేశారు.

### వ్యక్తికి గాయాలు

**అచ్చంపేట రూరల్:** మండలంలోని ఘనపూర్‌లో పీర్లచావిడి వద్ద అలాయ్ ఆడుతున్న ఓ వ్యక్తికి గాయాలైన ఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కానుగుల వెంకటయ్య పీర్లచావిడి వద్ద అలాయ్ ఆడుతుండగా ప్రమాదవశాత్తు అందులో పడ్డాడు. కాళ్ల పాదాలు కాలి తీవ్ర గాయాలయ్యాయి. అచ్చంపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చారు.

### అటవీశాఖ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

**మన్ననూర్:** అమ్రాబాద్ పులుల రక్షిత అభయారణ్యంను ప్లాస్టిక్ ఫ్రీ జోన్‌గా అటవీశాఖ అధికారులు ప్రకటించింది. ఇది శుభపరిణామం అయినప్పటికి ఆ శాఖకు చెందిన సిబ్బందికి వర్తించకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. కొన్ని రోజులుగా ప్లాస్టిక్ వాడకంను అటవీశాఖ పూర్తిగా నిషేధించింది. ఈ క్రమంలో ప్రస్తుతం ప్రయాణీకులు, పర్యాటకులు అధికారుల నిబంధనలు తూచ తప్పకుండా పాటిస్తున్నారు. ప్లాస్టిక్ నిషేధం తమకు మాత్రం వర్తించదన్నట్లుగా అటవీశాఖ సిబ్బంది యథేచ్ఛగా ప్లాస్టిక్ బాటిళ్లలో నీళ్లు తెచ్చుకుని అటవీ సరిహద్దు ప్రాంతంలో ఉపయోగించడం బుధవారం చర్చానీయాంశంగా మారింది. ఒకరి ఒక న్యాయం మరొకరికి ఒక న్యాయమా అంటూ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అటవీ పరిసర ప్రాంతంలో ప్లాస్టిక్ పాటిళ్లను ఉపయోగించిన అటవీశాఖ సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో అటవీశాఖ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

### మార్గదర్శకుడు ఏకలవ్యుడు



**లింగాల:** ఎరుకల జాతికి ఏకలవ్యుడు మార్గదర్శకుడని ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.శ్రీనివాసులు, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు కేటి.తిర్పతయ్య అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏకలవ్యుడి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండు దగ్గర ఉన్న ఏకలవ్యుడి విగ్రహానికి ఎరుకల సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచు కోనేటి తిర్పతయ్య, బుడ్డయ్య, నాగేశ్వర్, పర్వతాలు, శ్రీనివాసులు, మల్లేష్, నర్సింహులు, శ్రీరాములు, హన్మంతు, విజయలక్ష్మి, పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

**మన్ననూర్:** శ్రీశైలం–హైదరాబాద్ ప్రధాన రహదారి అమ్రాబాద్ మండలం వటువర్లపల్లి గ్రామం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలైన ఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం హైదరాబాద్‌కు చెందిన ఓ కుటుంబసభ్యులు కారులో శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని దర్శించుకుని తిరుగు ప్రయాణమయ్యారు. రాసుమోళ్ల బావి సమీపంలో ఎదురుగా వచ్చిన ఇన్నోవా కారు అదుపుతప్పి వారి కారును ఢీకొట్టింది. ఇద్దరు చిన్నారులతో పాటు మరోవ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడ్డవారిని మన్ననూర్‌లోని ఆర్టీటీ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలివెళ్లారు.

### హైందవ సంస్కృతి గొప్పది



**తాడూరు:** హైందవ సంస్కృతి గొప్పదని హిందూ వాహిని తెలంగాణ ప్రాంత సంఘటన్ యాదిరెడ్డి అన్నారు. మండలంలోని ఐతోల్ శిరిడిసాయి ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం హిందువులు విచ్ఛిన్నం చేసే కుట్ర జరుగుతోందన్నారు. హిందువులు సంఘటితమై హైందవ ధర్మం పట్ల కట్టుబడి ఉండాలన్నారు. అనంతరం హిందూవాహిని మండల కమిటీ ఎంపిక చేశారు. కన్వీనర్‌గా రమేష్, కోకన్వీనర్‌గా నరేష్, మండల కన్వీనర్‌గా నాగరాజు, రాజు, పరుశరాముడు ఎంపికయ్యారు. జిల్లా కన్వీనర్‌గా శివ, కోకన్వీనర్‌గా హరికృష్ణ, సంపర్క్‌ప్రముకుగా ఆనంద్‌సింగ్ ఎంపికయ్యారు.

### అక్రమ అరెస్టులు సరికాదు

**కల్వకుర్తిరూరల్:** నియోజకవర్గంలోని కడ్తాల్‌లో బీఆర్‌ఎస్ నాయకుడు మాజీ జెడ్పీటీసీ సభ్యుడు దశరథనాయక్‌తో పాటు పలువురు పార్టీ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదని కల్వకుర్తి మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్‌గౌడ్ అన్నారు. బుధవారం స్థానిక ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనలో కస్తూర్బా పాఠశాల నిర్మాణం పూర్తయ్యిందని కొన్ని అనివార్యకారణాల వల్ల ప్రారంభం వాయిదా వేశారన్నారు. బుధవారం ఆ పాఠశాలను కాంగ్రెస్ మంత్రులు ప్రారంభించడంతో బీఆర్‌ఎస్ నాయకులు హాజరుకాకుండా ఎక్కడ ప్రశ్నిస్తారనే భయంతో ముందస్తుగా అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.